
యూనిట్ 2

# 5. పారిపోయిన గిన్నెలు

## చిత్రం చూడండి - ఆలోచించండి - మాట్లాడండి




★ కూరగాయలు ఎందుకు ఎగిరిపోతున్నాయి?

★ కూరగాయలు 'నీకు తగిన శాస్తి' జరిగిందని ఎందుకు అంటున్నాయి?

★ కూరగాయలు అమ్మేవాడు కూరగాయలతో ఏం మాట్లాడుతున్నాడు?

**పిల్లలకు సూచనలు :**


★ పాఠంలోని చిత్రాలను చూడండి. చిత్రాలను గురించి మాట్లాడండి.

★ పాఠాన్ని చదవండి. అర్థంకాని పదాలకింద గీత గీయండి.

★ గీత గీసిన పదాలకు అర్థాలను మీ మిత్రులను గాని, ఉపాధ్యాయులను గాని అడిగి లేదా 'పదాలు – అర్థాలు' అనే పట్టికలో చూసి తెలుసుకోండి.



3rd Telugu FL initial pages fina43 43 28-08-2012 13:33:02



విజయనగర రాజ్యంలో వరహాలయ్య అనే వ్యాపారి ఉండేవాడు. ప్రజలు తమ అవసరాలకోసం అతని దగ్గర అప్పు తీసుకునేవారు. తీసుకున్న అప్పు తిరిగి చెల్లించడంలో కాస్త ఆలస్యమైతే బలవంతంగా ఎక్కువ డబ్బులు వసూలు చేసేవాడు. మరో ఆధారం లేక ఇబ్బంది కలిగినప్పటికీ ప్రజలు అతన్నే ఆశ్రయించేవారు. ఈ విషయం రాయలవారి ఆస్థానంలో ఉన్న తెనాలి రామకృష్ణుడికి తెలిసింది. ఎలాగైనా వరహాలయ్యకు బుద్ధి చెప్పాలనుకున్నాడు.

ఒకరోజు రామకృష్ణుడు వరహాలయ్య దగ్గరికి వెళ్ళి "మా ఇంట్లో రేపు విందు జరుగుతుంది. అన్నం వండడానికి ఒక పెద్ద గిన్నె కావాలి" అని అడిగాడు. అందుకు వరహాలయ్య "రెండు బంగారు నాణేలు ఇస్తేనే అరువుగా గిన్నె ఇస్తాను," అన్నాడు. రామకృష్ణుడు సరేనని ముందుగానే రెండు బంగారు నాణేలు చెల్లించి గిన్నెను తీసుకువెళ్ళాడు.

రెండు రోజుల తరువాత రామకృష్ణుడు తాను తీసుకువెళ్ళిన గిన్నెతో పాటు మరో గిన్నెను కూడా వరహాలయ్యకు ఇచ్చాడు. "నువ్వు ఇచ్చిన గిన్నెకు నిన్న రాత్రి ఈ గిన్నె పుట్టింది," అని చెప్పాడు. రామకృష్ణుడు ఇంత అమాయకుడా? వరహాలయ్య సంబరపడిపోయాడు.

అతనెటువంటి వాడయితేనేం నాకు మాత్రం భలే లాభం అనుకున్నాడు.

వారం రోజుల తర్వాత రామకృష్ణుడు తిరిగి వరహాలయ్య దగ్గరికి వెళ్ళాడు. "రేపు మా అమ్మగారి పేరుమీద అన్నదానం

© SCERT not to be republished



3rd Telugu FL initial pages fina44 44 28-08-2012 13:33:02


చేయాలనుకుంటున్నాను. నాకు కొన్ని గిన్నెలు కావాలి. ఇదివరకటిలాగే అద్దె చెల్లిస్తాను," అన్నాడు.

అందుకు వరహాలయ్య, "కొన్ని కాదు; నా దగ్గర ఉన్న అన్ని గిన్నెలూ ఇస్తాను," అన్నాడు సంతోషంగా. ఇంట్లో ఉన్న గిన్నెలన్నీ బండిమీద వేసి రామకృష్ణుడి ఇంటికి పంపించాడు. ఈసారి తనకు ఎంత లాభం కలుగుతుందో అని ఆశగా ఎదురు చూడసాగాడు వరహాలయ్య.

పది రోజులు గడిచిపోయాయి. రామకృష్ణుడు గిన్నెలు తిరిగి ఇవ్వలేదు. చివరకు వరహాలయ్యే అతని ఇంటికి వెళ్ళి గిన్నెలను గురించి అడిగాడు. అప్పుడు రామకృష్ణుడు, "నువ్వు ఇచ్చిన గిన్నెలు నిన్నరాత్రి పారిపోయాయి," అని చెప్పాడు. "గిన్నెలు పారిపోవడం ఏమిటి? అంతా మోసం!" అంటూ అరిచాడు వరహాలయ్య. నేరుగా రాజుగారి దగ్గరికి వెళ్ళి రామకృష్ణుడిమీద ఫిర్యాదు చేశాడు.

రాజుగారు రామకృష్ణుణ్ణి పిలిపించి వివరాలు అడిగి తెలుసుకున్నారు. వరహాలయ్య గురించి కూడా వివరాలు సేకరించారు.

వరహాలయ్యతో, "నీ గిన్నెకు మరో గిన్నె పుట్టడం నిజమయినప్పుడు గిన్నెలు పారిపోవడం కూడా నిజమేగా!" అన్నాడు రాజు.



వరహాలయ్య సిగ్గుతో తల దించుకున్నాడు. తనకు బుద్ధి చెప్పడానికే రామకృష్ణుడు ఇలా చేశాడని అర్థం చేసుకున్నాడు. అప్పటినుంచి వరహాలయ్య నీతిగా జీవించాడు.


ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వంవారిచే ఉచిత పంపిణీ
3rd Telugu FL initial pages fina45 45 28-08-2012 13:33:02

## ఇవి చేయండి

### I వినండి - ఆలోచించి చెప్పండి



అ) కథను మీ సొంతమాటల్లో చెప్పండి.

ఆ) 'పారిపోయిన గిన్నెలు' అని పాఠం పేరు విన్నప్పుడు మీకు ఏమనిపించింది?

ఇ) కథలో మీకు నవ్వు తెప్పించిన సన్నివేశం ఏది ? మీకు ఏ ఏ సందర్భాలలో నవ్వు వస్తుందో చెప్పండి ?

ఈ) వరహాలయ్య డబ్బుకోసం ఆశపడ్డాడు కదా ! మరి మీరు దేనికైనా ఆశపడ్డారా ? ఎప్పుడు ?

ఉ) వరహాలయ్య ఎలాంటివాడని రాజుగారికి తెలిసి ఉంటుంది ?

### II ధారాళంగా చదవండి - అర్థంచేసుకొని చెప్పండి. రాయండి



(అ) కింది వాక్యాలు చదవండి. ఎవరు ఎవరితో అన్నారో చెప్పండి.

1. అంతా మోసం !
2. మా ఇంట్లో రేపు విందు జరుగుతుంది.
3. గిన్నెలు పారిపోవడం ఏమిటి ?
4. ఎంత లాభం కలుగుతుందో !
5. గిన్నెలు పారిపోవడం నిజమేగా !



ఆ) వరహాలయ్యకు ఆశ ఎక్కువ. దీనికి సంబంధించిన పేరా పాఠంలో ఎక్కడుందో గుర్తించి ధారాళంగా చదవండి.

(ఇ) కింది వాక్యాలను చదవండి. వీటిని మీ పాఠం ఆధారంగా సరైన క్రమంలో రాయండి.

1. తిరిగి ఇచ్చేటప్పుడు పెద్దగిన్నెకు చిన్నగిన్నె పుట్టిందని ఇచ్చాడు.
2. "గిన్నెలు నిన్నరాత్రి పారిపోయాయి," అని రామకృష్ణుడు చెప్పాడు.
3. రామకృష్ణుడు వరహాలయ్య దగ్గర పెద్దగిన్నె తీసుకున్నాడు.
4. నేనిచ్చిన గిన్నెలు ఏవి, అని వరహాలయ్య అడిగాడు.
5. అన్నదానానికి మరికొన్ని గిన్నెలు కావాలని తీసుకున్నాడు రామకృష్ణుడు.



3rd Telugu FL initial pages fina46 46 28-08-2012 13:33:02

## III ఆలోచించి రాయండి



అ) రామకృష్ణుడు రాజుగారితో వరహాలయ్య గురించి ఏమి చెప్పిఉంటాడు?

ఆ) వరహాలయ్య రామకృష్ణుడి అమాయికత్వానికి సంబరపడిపోయాడు. నిజానికి రామకృష్ణుడు అమాయికుడేనా ? ఎందువల్ల ?

ఇ) వరహాలయ్య అప్పిచ్చి డబ్బులు ఎక్కువగా వసూలు చేసేవాడు కదా ! ఇది సరైనదా?

ఈ) రామకృష్ణుని స్థానంలో నీవే ఉంటే వరహాలయ్యకు ఎలా బుద్ధి చెబుతావు?

## IV పదజాలం



అ) కింద చూపిన విధంగా, ఇచ్చిన పదాల చివరి అక్షరంతో మొదలయ్యే పదాలు చెప్పండి. రాయండి.

ఉదా : వ్యాపారం – రంగు – గునపం – పండుగ – గడప – పడగ

1. దురాశ –
2. నీతి –
3. మోసం –

© SCERT Not to be republished

ఆ) వరహాలయ్యకు ఆశ ఎక్కువ కాబట్టి అతన్ని "ఆశపోతు" అంటారు.



కింది వాక్యాలు చదవండి. ఎవరిని ఏమంటారో చెప్పండి.

1. ఎప్పుడూ ఏదో ఒకటి తింటూండేవాణ్ణి ........................................
2. ఎప్పుడూ పొగరుగా ఉండేవాణ్ణి ........................................
3. ఎప్పుడూ ఊరికే తిరిగేవాణ్ణి............................................
4. ఎప్పుడూ సోమరిగా ఉండేవాణ్ణి........................................

ఇ) కింది పదాలను చూడండి. ఏకవచన పదానికి బహువచన పదాలున్నాయి.

| ఏకవచనం | బహువచనం |
|---|---|
| పుస్తకం | పుస్తకాలు |

ఇలా ఏకవచన పదం చివర "ం" లేదా "ము" ఉన్నప్పుడు బహువచన రూపం ఎలా ఏర్పడుతోందో గమనించండి. మరికొన్ని ఏకవచనాలకు ఈ విధంగా ఏర్పడే బహువచన పదాలు రాయండి.

| ఏకవచనం | బహువచనం |
|---|---|
| బలపం | ..................... |
| భవనం | ..................... |
| గోపురం | ..................... |
| నగరం | ..................... |
| దేశం | ..................... |
| గ్రామం | ..................... |
| విమానం | ..................... |






## V సృజనాత్మకత



అ) పాఠంలోని నాలుగో పేరాను చదవండి.

వరహాలయ్యకూ రామకృష్ణుడికీ మధ్య జరిగిన సంభాషణ రాయండి.



రామకృష్ణుడు : ..................................

వరహాలయ్య : ..................................

రామకృష్ణుడు : ..................................


వరహాలయ్య : ..................................

రామకృష్ణుడు : ..................................

వరహాలయ్య : ..................................

ఆ) రామకృష్ణుడు వరహాలయ్యకు బుద్ధి చెప్పడానికి అబద్ధమాడాడు కదా! ఇది సరయినదేనా! ఎందువల్ల?

## VI ప్రశంస / ప్రాజెక్టు పనులు



(అ) ప్రజలు డబ్బులకు ఇబ్బంది పడినప్పుడు వరహాలయ్య దగ్గరికి డబ్బుకోసం వచ్చేవారు కదా! మీ స్నేహితులు వేటికోసమైనా ఇబ్బందిపడితే మీరు ఏం చేస్తారు?

ఆ) మీ గ్రంథాలయంలో ఉన్న పుస్తకాలలో తెనాలి రామకృష్ణుడి కథల పుస్తకం తీసుకోండి. చదవండి. వాటిని రాసి ప్రదర్శించండి.

## VII భాషను గురించి తెలుసుకుందాం



(అ) కింది పదాలను ధారాళంగా స్పష్టంగా చదవండి. ఒత్తు అక్షరాలకు '◯' చుట్టండి.

| | | | |
|---|---|---|---|
| శక్తి | ఖడ్గం | ధర్మం | మూర్ఖుడు |
| వ్యక్తిత్వం | సూర్యరశ్మి | కృష్ణార్జునులు | న్యాయం |

(ఆ) కింది అక్షరాలను స్పష్టంగా పలకండి.

| | | | | | |
|---|---|---|---|---|---|
| క్తి | డ్గం | ర్మం | ర్ఖు | న్యా | వ్య |
| త్వం | ర్య | శ్మి | ష్ణా | ర్జు | క్తి |

ర్త క్ర
ట్న ధ్మ
ర్య డ్గ
వ్య త్వ

పై అక్షరాలను గమనించారు గదా ! ఇలా ఒక హల్లుకు మరొక హల్లు ఒత్తుగా చేరితే దాన్ని **"సంయుక్తాక్షరం"** అంటాం.

ఆ) పాఠంలోని సంయుక్తాక్షర పదాలను రాయండి.

..................... ..................... .....................

..................... ..................... .....................

..................... ..................... .....................

ఇ) మీకు తెలిసిన మరికొన్ని సంయుక్తాక్షర పదాలను రాయండి.

..................... ..................... .....................

..................... ..................... .....................

..................... ..................... .....................



### నేనివి చేయగలనా?



| | | |
|---|---|---|
| 1. | కథను సొంతమాటల్లో చెప్పగలను. | ఔను / కాదు |
| 2. | కథను ధారాళంగా చదవగలను. | ఔను / కాదు |
| 3. | కథను సొంతమాటల్లో రాయగలను. | ఔను / కాదు |
| 4. | తెనాలి రామకృష్ణుడి కథకు సంభాషణలు రాయగలను. | ఔను / కాదు |

**మోసం చేయడం కంటే ఓటమిని పొందటమే గౌరవదాయకమైన విషయం – అబ్రహాం లింకన్**

© SCERT not to be republished



3rd Telugu FL initial pages fina49 49 28-08-2012 13:33:02

యూనిట్ 2

# దయ

చదువు - ఆనందించు

పూర్వం కపిలవస్తు నగరాన్ని శుద్ధోదనుడు అనే రాజు పాలించేవాడు. అతని కుమారుడు గౌతముడు. అతనికి సిద్ధార్థుడు అనే పేరు కూడా ఉంది. గౌతముడు బాల్యంనుంచి పెద్దలమీద గౌరవం, భూతదయ వంటి సుగుణాలతో పెరిగాడు. దేవదత్తుడు అతని బాల్యమిత్రుడు.


ఒకనాడు వాళ్ళిద్దరూ నదీతీరానికి వెళ్ళారు. అక్కడ ఆకాశంలో హాయిగా ఎగిరే హంసలను దేవదత్తుడు చూశాడు. వాటిని వేటాడాలని బాణంతో కొట్టాడు. ఆ బాణం ఒక హంసకు తగిలి గిలగిలా కొట్టుకుంటూ గౌతముని ముందుపడింది. గౌతముడు జాలితో, కింద పడిన హంసను ఒడిలోకి తీసుకొని నెమ్మదిగా బాణం తీసేశాడు. దాని శరీరాన్ని నిమురుతూ దానికి ఊరట కలిగించాడు.

అప్పుడు దేవదత్తుడు అక్కడికి వచ్చి, తాను హంసను కొట్టాను కాబట్టి అది తనదే అన్నాడు. "మిత్రమా! ఆకాశంలో హాయిగా ఎగిరే హంసను ఎందుకు హింసించావు? జీవహింస పాపం కదా!" అంటూ హంసను ఇవ్వడానికి గౌతముడు ఇష్టపడలేదు. దానితో వాళ్ళ తగువు రాజుగారి దగ్గరికి వెళ్ళింది.

ఇద్దరూ రాజాస్థానంలో న్యాయాధికారికి విన్నవించారు. దేవదత్తుని బాణంవల్ల హంస చనిపోతే అది అతనిదయ్యేది. కాని భూతదయతో గౌతముడు దాని ప్రాణాన్ని కాపాడినందువల్ల అది గౌతమునిదే అవుతుందని న్యాయాధికారి తీర్పు చెప్పాడు.

ఈ తీర్పుతో దేవదత్తుడు సంతృప్తి పడలేదు. అందువల్ల న్యాయాధికారి ఒక పీటను తెప్పించి దానిమీద హంసను ఉంచమన్నాడు. గౌతముణ్ణి, దేవదత్తుణ్ణి విడివిడిగా హంసను పిలవమన్నాడు. అది ఎవరి దగ్గరకు వెళ్తే అది వారిది అవుతుందన్నాడు. మొదట దేవదత్తుడు హంసను పిలిచాడు. అతని కోపపు చూపులకు, కఠినమైన పిలుపునకు హంస రాలేదు. గౌతముడు ఆప్యాయంగా హంసను పిలవగానే ఆ హంస అతని ప్రేమపూర్వకమయిన పలుకులకు ఎగిరి అతని చేతులలో వాలింది. సిద్ధార్థుని అహింసాపద్ధతికి సభలోనివారందరూ చప్పట్లు కొట్టారు. రాజు, న్యాయాధికారి సంతోషించారు.

అందువల్ల కాఠిన్యంకంటే ప్రేమ, దయ ఉన్నవాళ్ళకే అందరి మన్ననా లభిస్తుంది.



©SCERT not to be republished



3rd Telugu FL initial pages fina50 50 28-08-2012 13:33:02